విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

రాపూరు సొసైటీ చైర్మన్‌గా వేణుగోపాల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు సొసైటీ చైర్మన్‌గా మంగళవారం రాపూరు సొసైటీ కార్యాలయం లో రాపూరు మండల ప్రముఖు లు, సుదీర్ఘ రాజకీయ కుటుంబ సభ్యులు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు సొసైటీ డైరెక్టర్లుగా గిలకపాడు స్థానికులు కెత చిన్న వెంకు రెడ్డి, రామిరెడ్డి పల్లి స్థానికులు మతకాల పెంచలయ్యలు కూడా బాధ్యత లు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది శాలువాతో పుష్ప గు చ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నా యకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

రూ.ఆరు కోట్లతో కొమ్మలపూడి అభివృద్ధి

- మంత్రి కాకాణికి జనం నిరాజనం - దారి పొడవున మంగళహారతులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని కొమ్మల పూడి గ్రామ పంచాయతీలో ఆరు కోట్ల పైగా అభివృద్ధి పనులు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం కొమ్మలపూడి గ్రామ గడపగడప కార్యక్రమం లో మంత్రికి నేతలో కార్యకర్తలు మహిళలు జననిరాజనం పలికారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కు మన్నెమాల శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, సర్పంచ్ బందెల వేణుగోపాల్, ఎంపీటీసీ శిరీషా ఆధ్వర్యంలో బాణాసంచా మేళ తాళాలు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. గ్రామంలో మంత్రికి జననీరాజనం పలికారు. ప్రతి ఇంటా నవ్వుల పంటను మంత్రి కళ్ళారా చూసి కృషి అయ్యారు. అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించే దని వైసీపీ ప్రభుత్వం ఎలాంటి మధ్య వర్తులు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ తీసుకొచ్చి నేరుగా ఖాతాల్లో లబ్ధిదారులకు జమ చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలోనే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారని అన్నారు. టిడిపి ప్రభుత్వం చేయనివి వైసిపి ప్రభు త్వం చేస్తున్నవి ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలని గుర్తు చేశారు. పేదలందరికీ గృహాలు అర్హులైన వారికి పింఛన్లు కాపు నేస్తం నేతన్న నేస్తం జగనన్న చేదో డు ఆసరా ఇలా ఎన్నో పథకాలను వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అందిస్తుందని తెలిపా రు. చంద్ర బాబునాయుడు ఇచ్చిన హామీ హామీలు విస్మరిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులందరూ కలసికట్టుగా గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు. ఒక్క కొమ్మల పూడి గ్రామంలోని కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు ప్రధాన రహదారి పాఠశాలలు అభివృద్ధి పథంలో నడి పేమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో 74వ సచివాలయ పరిధిలో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం జరుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో

ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. 2024 లో కూడా ఒక ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ , ఎంపీటీసీ శిరీషా, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సుధీర్ రెడ్డి, తులసిరామ్ యాదవ్ గుంజి రమేష్, చాన్ బాషా ,సర్పంచ్ ఏడుకొండలు, రమేష్ మండల వ్యాప్తంగా వైసిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే..

- సచివాలయం పరిధిలో రూ.11 కోట్ల సంక్షేమ అభివృద్ధికి అందజేత
- సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే విమర్శలు - ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర- మర్రిపాడు: దేశ రాజకీయాల్లోనే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామాజిక, అణగారిన వర్గాల ప్రజలకు ఆర్థికం గా తోడ్పాటును అందిస్తూ ప్రతి గడపకు, గ్రామానికి సంక్షే మ, అభివృద్ధి పథకాలను అందిస్తూ సంక్షేమాభివృద్ధి పాలన సాగిస్తు న్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈర్లపాడు సచివాలయం పరిధిలోని పెగళ్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి తన పాలనలో అందచేసిన సంక్షేమ పథకాల మొత్తాన్ని వారికి చదివి వినిపించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని ఎమ్మెల్యే మేకపా టి వారిని కోరారు.వైఎస్సార్ సుజల పథకం కింద పెగళ్లపాడు గ్రామం, ఎస్సీ కాలనీల్లో వాటర్ ప్లాంట్ లను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిం

చారు. ఒక్క ఈర్లపాడు సచివా లయం పరిధిలోనే రూ.11 కోట్లు మేర సంక్షేమ, అభివృద్ధి పథకా లను అందించారని, అందులో ముఖ్యంగా రూ. 2 కోట్ల మేర ఆసరా నగదే మహిళలకు జమ చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సమస్య లను తెలుపుకునే సమయంలో కొందరు సమస్యలు తీరక వారి బాధలను తెలుపుతుంటారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు మేము కృషి చేస్తు న్నామని, కానీ కొంత మంది అదే పనిగా చేసిన సంక్షేమం, అభివృద్ధిని గురిం చి కాకుండా ఇలాంటివి మాత్రమే ప్రచారా లు చేసుకుంటుంటారని అన్నారు. సామా జికంగా, ఆర్థికం గా, అణగారిన వారిని అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, ప్రజల మద్దతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. జగనన్న మరోమారు ఆశీర్వదించేందు కు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చెవుల ప్రణవి శ్రీనివాస్, మండల వైసీపీ కన్వీనర్ సుబ్బిరెడ్డి, దుద్దుగుంట కృష్ణ ప్రసాద్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కొనంగి శ్రీనివాసులు నాయుడు, మాధవ్ రెడ్డి, కొండారెడ్డి, గుర్రం నాగేశ్వరావు, శ్రీధర్ రెడ్డి,సోషల్ మీడియా కో కన్వీనర్ ఓంకారం, అధికారులు పాల్గొన్నారు.

క్లస్టర్ సభ్యులతో మాలేపాటి సమావేశం

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన కావలి టిడిపి కార్యాలయంలో మంగళవారం 6వ క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పాల వెంకట్రావు ఆధ్వర్యంలో క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు ప్రతి ఒక్కరితో మాట్లాడి టిడిపి గెలుపుకి తమవంతుగా అందించు సలహాలను స్వీకరించారు. ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని వచ్చిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో 6వ క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పాల వెంకట్రావు, యూనిట్ ఇంచార్జ్ లు తుళ్లూరు మల్లికార్జున, మర్రి రవి, జంపాని శ్రీనివాసులు, పార్టీ ముఖ్య నాయకులు పులి సుధాకర్, ఉప్పాల మాలకొండయ్య, ఆలపాక రవి, నారు బోయిన దాసు, బూత్ కన్వీనర్లు ఉప్పాల వెంకయ్య, చిమ్మిలి మార్కండేయులు, గంగపట్నం గోవిందరావు, బత్తల శ్రీను, దేగ శ్రీకాంత్, పులుసు రమేష్, ఉప్పాల నరసింహారావు, జరుగుమల్లి జయరావు, మంద చిన్నయ్య, పంతగాని వసంతరావు, సందు సీనయ్య, జంపాని కళ్యాణ రావు పాల్గొన్నారు.

జగనన్న భూ రక్ష స్టోన్ ప్లాంటేషన్

విశాలాంధ్ర-ముత్తుకూరు: జగనన్న భూ రక్ష పథకం లో భాగంగా మంగళవారం వల్లూరు, మల్లూరు పంచా య తీల పరిధిలో స్టోన్ ప్లాంటేషన్ చేశారని జాయింట్ కలెక్టర్ కూర్మ నాథ్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగ నన్న భూహక్కు, భూ సంరక్ష పథకం కింద ఆయా పంచాయతీలలో పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. సర్వే అనంతరం లబ్ధిదారులకు హద్దులను ఏర్పాటు చేసే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని అందులో భాగంగానే రాళ్ల నాటే ప్రక్రియ ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో రైతులకు భూ హద్దుల విషయంలో ఎలాంటి సమస్య ఉత్ప న్నం కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డి ఎస్ ఎల్ ఓ హనుమాన్ ప్రసాద్, నెల్లూరు డివిజన్ డిఐఎస్ శ్రీరామ్మూర్తి, తహశీల్దార్ సురేష్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, మండల సర్వేయర్ కామేశ్వరరావు, వీఆర్వోలు, సచివాలయ అసిస్టెంట్ సర్వేయర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించాలి

సామాజిక వేత్త మాలకొండారెడ్డి

విశాలాంధ్ర-లింగసముద్ర: సమాజం లో పెరుగుతున్న బాల్య వివాహాలను నియంత్రించి బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులను ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండారెడ్డి కోరారు. బాలికలకు పద్దెనిమిది, బాలురకు ఇరవై ఒక్క సంవత్సరాలు వచ్చిన తరువాత మాత్రమే వివాహాలు చేయాలని తెలిపారు. బాల్య వివాహాలని నిర్వహించినా, ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరం అని తెలిపారు. దీనికి జైలు శిక్ష, జరిమానాలు ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పౌర సంస్థలు, ప్రజలను చైతన్య పరిచి బాల్య వివాహాల నిషేధిత చట్టాలని పటిష్టంగా నిర్వహించడానికి కృషి చేయాలని కోరారు. తల్లి తండ్రులు ఆడ మగ శిశువుల మధ్య వివక్ష లేకుండా బిడ్డలను పెంచి విద్యాబుద్ధులు నేర్పాలని కోరారు.

బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం

సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: ప్రజా వ్యతిరేక విధా విధానాలతో నిరంకుశ మతో న్మాదాలతో దేశాన్ని పట్టిపీడి స్తున్న బిజెపిని సాగనంపి దేశాన్ని పరి రక్షించు కుం దాం.. అని నెల్లూరు రూరల్ మండ లం సౌత్ మోపూర్ లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రచార భేరిలో పాల్గొన్న సిపిఐ సీనియర్ నాయకులు మముజుల దశరథ రామయ్య అన్నారు. ఈ దుర్మార్గపు మతతత్వ శక్తులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్‌పరం చేస్తున్న బిజెపిని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన అన్నారు. అందుకోసం ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరు లో జరుగుతున్న ఈ ప్రచార భేరి యాత్రలో అందరూ పాల్గొని ప్రజలు విరివిగా ఈ యాత్రకు తమ మద్దతు తెలియజే యాలని, మే ఒకటవ తేదీన ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల సీపీఐ నాయకులు చల్ల నరసయ్య, ఆదినారాయణ, పముజుల హరి పాల్గొన్నారు.

నారాయణ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని నారాయణ స్కూల్ లో సోమవారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కి వచ్చిన తల్లిదండ్రులు తమ చిన్నారులను ఆ వస్త్రాలలో చూసి తెగ సంబరపడ్డారు. నారాయణ పాఠశాల ఏజీఎం.రవి వర్మ, ఆర్ ఐ చందు, ఈ కిడ్స్ సివో అప్ష అంజుమ్, ఈ-చాంప్స్ సివో శాంతి, ఆర్ ఎంసి ప్రిన్సిపాల్ సుమంత్ విచ్చేసి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించడానికి, మంచి నడవడిక నేర్చుకోవడానికి నారాయణ స్కూల్ ఒక మంచి విద్యాలయం అని తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి స్కూల్ వ్యవస్థాపకుడు పొంగూరు నారాయణ బాటలు వేశారని, ఆ బాటలో ప్రతి ఒక్కరినీ నడిపిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేశారు. విద్యుద్దీప కాంతులలో, ఆహ్లాదకర వాతావరణంలో స్కూల్ ఆవరణలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఇంచార్జీ లిడియా గ్రేస్, ఈ కిడ్స్ ఇంచార్జ్ రమాదేవి, ఏవో నరసింహారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హట్రిక్ విజయం దిశగా ఎమ్మెల్యే అడుగులు

- నియోజకవర్గంలో గడప గడపకు అపూర్వ స్పందన
- అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హట్రిక్ విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి నియోజకవర్గంలో గెలుపొందారు. వరుసగా మూడో సారి కూడా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని ను గెలిపించుకోవాలని వైసిపి శ్రేణులు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే అధ్వర్యంలో నిర్వహిస్తున్న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఇటీవలే 100 రోజులు పూర్తి చేసుకుంది. 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన అభిమానులు పెద్ద వేడుకను నిర్వహించారు. గడప గడప కు కార్యక్రమంలో నియోజక వర్గంలోని ప్రతి పల్లె, పట్టణం ఆయనకు సాదరంగా స్వాగతం పలికింది. మహిళలు హారతులు ఇవ్వగా, స్థానికులు పూలవర్షంతో ముంచెత్తుతున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆయన వెంట నడుస్తుండగా, అడుగు ముందుకు వేస్తూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వైసిపి శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం నింపుతున్నాడు. నియోజకవర్గంలో ఆయన దృష్టికి వచ్చిన, తెలియచేసిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరింప చేస్తున్నాడు. ప్రతి వార్డులో సచివా లయ గృహ సారథులు, వార్డు ఇంచార్జి ల ఆధ్వర్యంలో "మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసు కుంటూ ఎమ్మెల్యే విజయానికి వారు పునాది వేస్తున్నారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాలల వార్షికోత్సవం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో వార్షి కోత్స వాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉం దని ఎంపీపీ గండవరపు సుగుణ తెలిపారు. మండల కేంద్రంలోని బలిజ పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం వార్షికోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సంబరాలను ఎంపీపీ గండవరం సుగుణ ప్రారంభించి అనంతరం ఆమె మాట్లా డుతూ పాఠశాలలలో సుమారు 20 ఏళ్ల క్రితం వార్షికోత్సవాలు జరిగేవని, ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వ పాఠశాలలో జరిగేవి కావన్నారు. కేవలం ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే ప్రస్తుతం ఇవి జరుగు తున్నాయన్నారు. అయితే ప్రధానోపాధ్యాయుడు కృష్ణ ఎక్కడ పనిచేసిన ఆ పాఠశాలలో ప్రతి ఏడాది స్థానికుల సహ కారంతో వార్షికోత్సవ సంబరాలు చేస్తుంటాడని ఆమె కొనియాడారు. అనంతరం ఎంఈఓ మధుసూదన్ మాట్లాడుతూ కృష్ణ కుమార్ విద్యా ర్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుడని ఆయన తెలిపారు. అలాంటి ఉపాధ్యాయుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయా పాఠశాలల్లో కూడా ప్రతి ఏడది వార్షిక సంబరాలు జరిగేలా చేయడం వల్ల విద్యార్థుల్లో చదువుతోపాటు నైపుణ్యత కూడా పెరుగుతాయి అన్నారు. అనంతరం విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతి నిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వం..

విశాలాంధ్ర - కావలి: వ్యవసాయాన్ని సైతం కార్పోరేట్లకు బిజెపి ప్రభుత్వం దారాదత్తం చేస్తున్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య విమర్శించారు. వామపక్ష పార్టీల పిలుపుమేరకు కావలి పట్టణం వెంగళరావు నగర్ 22వ వార్డు పాత మసీదు, నవావికాస్ సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను, అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వా మ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం అంటూ పాలన చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కేంద్రం ప్రభుత్వ మద్దతుతో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీలు చేస్తున్న పోరాటాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వెంగల్ రావు నగర్ ఏరియా కార్యదర్శి పసుపులేటి పెంచల నరసింహ, నాయకులు బోగిశెట్టి కిష్టయ్య, చెన్నయ్య, అన్వర్ భాష, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరరావు, ప్రభాకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైద్యానికి సహాయం చేయండి..

బాధితుల అభ్యర్థన

విశాలాంధ్ర - కావలి : తమ కుమారుని వైద్యానికి సహాయం చేయాలని ముసునూరు ఫ్యాక్టరీ కాలనీకి చెందిన గుర్రంకొండ సాగ ర్, చామంతిలు వేడు కుంటున్నారు. మంగళవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో వారు మాట్లాడుతూ తమ కుమారుడు గుర్రంకొండ వినీత్ గత సంవత్సరం అక్టోబర్ 16, 2022 న బోగోలు మండలం కోవూరుపల్లి వద్ద జరిగిన యాక్సిడెంట్ లో ప్రమాదానికి గురయ్యాడని తెలిపారు. వెన్నెపూస దెబ్బతినడంతో చెన్నై విజయ హాస్పిటల్ లో, చెన్నై గ్లోబల్ హాస్పిటల్ లో చూపించామన్నారు. వైద్యం కోసం చాలా ఖర్చు చేశామని, అయినప్పటికీ తమ కుమారుడు కోలుకోలేదని, ఉన్న ఇల్లు కూడా అమ్మేశామని ఇంట్లోనే ట్రీట్మెంట్ జరుగుతుందని తెలిపారు. డ్రెస్సింగ్ చేయడం లాంటివి జరుగుతుందని, ఇక ఖర్చు పెట్టే స్థితిలో మేము లేమని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కుమారుని వైద్యానికి సహాయం చేయాలని చేతులు జోడిస్తూ కన్నీటిపర్యంతం అవుతూ వేడుకున్నారు. సహాయం కోసం 7981375857 నంబరు ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుకన్య, సుజాత, కళావతి, హసీనా పాల్గొన్నారు.

రాపూరు డిపో ఎన్ఎంయు సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఆర్టీసి డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం లో మంగళవారం రాపూ రు డిపో కార్యదర్శి ఏ వి రమణ య్య అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిలుగా రాష్ట్ర సెక్రెటరీ పి.ఎస్. రెడ్డి, కె. రమణరాజు, జిల్లా చైర్మన్ టిఎంఎం కె రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి.ఎస్ వాసులు జిల్లా కార్య దర్శి జనా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎస్.కె గౌస్ బాషా డ్రైవర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వై.డి.కె.రెడ్డి, ఏడిసి ఆధ్వర్యంలో ఇతర అసోసియేషన్ ల నుండి ఏడుగురు ఉద్యోగులు ఎన్ఎం యులో చేరారు. వారిని రాష్ట్ర, జిల్లా నాయకులు పూల మాల లువేసి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అన్ని డిపోల్లో ప్రతి నెల చిన్న సమావేశం జరపాలన్న ఆదేశాలతో నిర్వహిస్తామని, డిపో సమస్యలను చర్చించి సమస్యల పరిష్కారం పై డిపో మేనేజర్ తో చర్చిస్తామన్నారు. పరిష్కారం కాకపో తే, జిల్లా డిపో ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళతామని, అక్కడా పరిష్కారం కాక పోతో రాష్ట్ర స్థాయిలో పరిష్కరించేలా చేస్తామని, విలీనమైన తరువాత రావలసిన రాయితీలలో ఓటి డబ్బులు వచ్చాయని, రాత్రి డ్యూటీల అలవెన్స్ వుందని, రాష్ట్ర స్థా యిలో నేషనల్ మజ్దూర్ యూనియన్ గుర్తింపు కోసం కూడా అన్ని సమస్యలను పరిష్కరిం చేందుకు చర్యలు చేపడతా మని తెలిపారు. ఈ సమా వేశంలో డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాలేయ ఆరోగ్యంపై మెడికవర్ హాస్పిటల్స్ అవగాహనా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మానవ శరీరంలోని అతి పెద్ద గ్రంథి కాలేయం. కాలేయం మానవ శరీరానికి అత్యంత ముఖ్యమైన, సంక్లిష్టమైన అవయవాలలో ఒకటి. ఇది జీవక్రియ, రోగనిరోధక శక్తి ,జీర్ణక్రియ వంటి వాటికి దోహదం చేస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలు ముఖ్యమైనవే. కానీ వాటిలో కాలేయం కొంచెం భిన్నం. ఎందుకంటే.. ఏ సమస్య వచ్చినా.. శరీరం ముందే సంకేతాలు ఇస్తుంది. కానీ కాలేయం విషయంలో అలా కాదు. పూర్తిగా భిన్నం. కాలేయం పూర్తిగా నాశనం అయ్యే వరకు ఎలాంటి సంకేతాలను ఇవ్వదు. ఎటువంటి సమస్యలు లేవని కాలేయాన్ని శ్రద్ధ చూపక పోవడం కచ్చితంగా ముప్పే అంటున్నారు డాక్టర్. జి వరప్రసాద రావు గ్యాస్ట్రో ఎంటరాలజీ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్,అటువంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి, ఏటా ఏప్రిల్ 19 ప్రపంచ కాలేయ దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కాలేయ సంబంధిత వ్యాధులు భారతదేశంలో మరణా లకు అత్యంత సాధారణ కారణం. వ్యాధులు వెంటనే లక్షణాలను చూపించనప్పటికీ, ఉక్కిరిబిక్కిరి అవుతున్న వ్యాధి సంకేతాలను గమనించడం అసాధ్యం కాదు.మీరు కాలేయ సంబంధిత వ్యాధి బారిన పడుతూ ఉంటే మీ శరీరం దానిని సూచించవచ్చు - కాళ్లు ,చీలమండలలో వాపు, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, జ్వరం, కామెర్లు, కడుపు నొప్పి, మూత్రం రంగులో మార్పు, పొట్ట చుట్టూ దురద, ఎరుపు చర్మం, మలంలో రక్తం మొదలైనవి. ఈ లక్షణాలను విస్మరించకూడదు. రెండు లేదా అంతకంటే ఎక్కువ లక్షణాలు ప్రబలంగా ఉన్నట్లయితే తక్షణ వైద్య సహాయం అవసరం. ఒక వ్యాధి అభివృద్ధి అయిన తర్వాత కష్టంగా మారే బదులు, కాలేయ ఆరోగ్యాన్ని ముందుగానే గ్రహిస్తే తద్వారా కాలేయ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.మద్యం మానుకోండి. ఆల్కహాల్ మీ శరీరాన్ని విపరీతంగా డీహైడ్రేట్ చేస్తుంది. మీ కాలేయం శరీరం నుండి విషాన్ని తొలగించడాన్ని కష్టతరం చేస్తుంది.ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి . ఆహారంలో ఆకు కూరలు ,పీచుపదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం.క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

ఒత్తిడి తగ్గించుకోండి: ఇండియాలో లివర్ పనితీరు దెబ్బతినడానికి ప్రధాన కామన్ కారణం ఆల్కహాల్. ఆల్కహాల్ కి అడిక్ట్ అయిపోవడం వల్ల రాను రాను సిర్రోసిస్ సమస్యకు గురవుతారు. హెపటైటిస్ బీ, సి వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ కూడా ఈ లివర్ ప్రాబ్లెమ్‌కు కారణం. 10 నుంచి 15 సంవత్సరాలకు పైగా ఈ ఇన్ఫెక్షన్స్ తో సతమతమయ్యే వారిలో సిర్రోసిస్ సమస్య కనిపించవచ్చని అన్నారు.

సుచేతనగర్ లో తాగునీటి సమస్యను పరిష్కరించండి : టిడిపి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 31వ వార్డు సుచేతనగర్ లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు డిమాండ్ చేశారు. మంగళ వారం సుచేతనగర్ లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. అక్కడి ప్రజలు తాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం లేదని విన్నవించుకున్నారు. స్పందించిన సుబ్బా నాయుడు కాలనీ మొత్తం తిరిగి తాగునీటికి వారు పడుతున్న అవస్థలను తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు ఇక్కడి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అక్కడ రిపేరులో ఉన్న బోరు, కుళాయి లను తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా చేసింది ఏమీ లేదని, రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ రకరకాలుగా దోచుకోవటం సరిపోయిందని, కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, యూనిట్ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, వార్డు అధ్యక్షులు మక్కిన హరిబాబు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మనోహర్, గౌరిపాటి శోభన్, వెంగయ్య, చల్ల వెంకటేశ్వర్లు, వర్ధినేని భాస్కర్, కూరపాటి మాల్యాద్రి, నలమోతు శ్రీనివాసులు, హరీష్, గొట్టిపాటి రాము, లింగంగుంట మస్తానయ్య, కంకణాల

కృష్ణమూర్తి, మాలకొండయ్య, కంచర్ల పుల్లయ్య, నరేంద్ర, అల్లూరయ్య పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల్లో మాక్ డ్రిల్

విశాలాంధ్ర- రాపూరు: అగ్నిమాపక వారోత్సవాల్లో నాల్గో రోజు పెట్రోల్ బంకుల వద్ద, గొడౌన్ లో వద్ద మాక్ డ్రిల్ నిర్వహించామని ఫైర్ అధికారి కుప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ అక్కడ పని చేసే సిబ్బందికి, అగ్నిమాపక పరికరాలపై అవగాహన, అగ్ని ప్రమాద సమయంలో పాటించవలసిన జాగ్రత్తలను, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రధాన రహదారి వెంబడి మైక్ ద్వారా ప్రమాద నివారణ చర్యలు తెలుపుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

రేషన్ సరుకులు సకాలంలో అందించండి

తహశీల్దారుకు వైసీపీ నాయకుల వినతి

విశాలాంధ్ర-రాపూరు: జగనన్న నువ్వే మా భవిష్య త్తు కార్యక్రమాన్ని గత కొన్ని రోజులుగా నిర్వహి స్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటింట తిరుగుతుండంతో వారి బాధలను తెలుసు కుంటూ వారి సమస్యల పరిష్కారం కోసం రేషన్ సరిగా ఇవ్వడం లేదన్న సమస్య వచ్చింది. స్పందించిన రాపూరు స్థానిక మండల వైసీపీ నాయకులు ప్రజలకు అందించే రేషన్ సరిగా ఇవ్వడం లేదని సమయ పాలన పాటించడం లేదని రాపూరు తహశీల్దారు శుభాషిణిని కలిసిన నాయకులు, రేషన్ పై ఎక్కువగా ప్రజలు సరిగా అందడం లేదని సమస్యలు తెలుపుతున్నారని ఆ సమస్య పరిష్కరించాలని ఎఎంసి వైస్ చైర్మన్ గంగి శెట్టి వెంకటేశ్వర్లు, గుండు రాఘవయ్య, సచివాలయం కన్వీనర్లు మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య, ఏటూరు మురళీ రెడ్డి, సుబ్బయ్య, రాపూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య, చిన్న మస్తాన్, వరబాబు, నాయ కులు తహశీల్దారు దృష్టికి తెచ్చారు. స్పందించిన తహశీల్దారు రేషన్ అందరికి సమ యాను కూలంగా అందేలా చర్యలు చేపడతామని తెలిపారని మండల వైసిపి నాయకులు తెలిపారు.

19న బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ బీసీ సాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ కొండూరు పాల్ శెట్టి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ తేదీన నెల్లూరు జిల్లాలో జరుగుతున్న బీసీ ఐక్య కార్యచరణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశానికి అఖిలపక్ష నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నా యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, కాలువ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా రానున్నారు. ఈ సమావేశం రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులు, మోసం ఎండ కట్టడానికి దోహదపడుతుందని, బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అణగదొక్కుతున్న వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు, బీసీలను చైతన్య వంతులుగా చేసేందుకు, బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం లాంటి విషయాలపై ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు పి.ఎల్ రావు , మహేష్ కుమార్, దోర్నాల హరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్‌ను ఐదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లోని ఐదవ తరగతి విద్యార్థు లకు గురుకుల పాఠశాల, విపి ఆర్ విద్య ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్‌ను(బిట్స్ రూపంలో ఉండేవి) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్‌రావు తయారు చేసి పుస్తకం రూపంలో వాటిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగ పడుతుందని విద్యార్థులు ఈ మెటీరియల్‌ను చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడేవారిపాలెంలో 'నువ్వే మా నమ్మకం జగన్'

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కందుకూరు నియోజక వర్గంలోని వలేటివారిపాలెం మండలం లోని బడేవారి పాలెం గ్రామ సచివాలయం కోడ్ నెంబర్ 10890082 పరిధిలో మంగళవారం జడ్పిటీసీ ఇంటూరి భారతి, వైసీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, నలమోతు చంద్రమౌళి, కొల్లూరి లక్ష్మీనరసింహం, ముప్వా మాల్యాద్రి,పోకూరి సింగయ్య, పోకూరి సుబ్బయ్య,ఇంటూరి వెంకటేశ్వర్లు, కొల్లూరి సుబ్బయ్య,కొల్లూరి నరసింహం, పోకూరి నరసింహం సచివాలయ కన్వీనర్లు, గ్రామ నాయకులు, గృహ సారథులు గడపగడపకు తిరిగి జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మ కం జగన్ అనే కార్యక్రమాల గురించి గత ప్రభుత్వం పరిపాలన గురించి జగనన్న ప్రభుత్వం పథకాల తేడా గురించి వివరించారు. ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు? అని వారికి వివరిస్తూ గృహ యజమానుల నుండి అంగీకారంతో గృహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటికి అంటిస్తూ, కరపత్రాలు ఇచ్చి మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ వైసీపీ నాయకులు, గృహసారథులు వలంటీర్లు పాల్గొన్నారు.

జోరుగా పారిశుధ్యం.. వీధి లైట్లు మరమ్మతులు

విశాలాంధ్ర-రాపూరు:రంజాన్ మాసం రంజాన్ పండుగ సందర్భంగా రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, బత్తిన పట్టాభి రామిరెడ్డి, కార్యదర్శి, వార్డు సభ్యులు కార్మికులతో మసీదులు వద్ద, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు, మురికి కాలువలో పారిశుధ్యం, బ్లీచింగ్ చల్లుట, వీధి లైట్లను పనులను ఎప్పటి కప్పుడు చేయించడం 8వవార్డు తూర్పు అగర్త కట్ట లో వీధి లైట్లు ఆరవ వార్డు లో ,ఐదవ వార్డులో మసీ దు వద్ద వీధి లైట్లు,సైడ్ కాలువలు పరిశుభ్రత చేశారని వార్డు సభ్యులు వారివారి వార్డులలో కార్మికులతో కలిసి పనులు చేయిస్తున్నారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడ నూతలలో సోమవారం రాత్రిపైడి ప్రియాంక (25) వివాహిత తన ఇంటిలోని ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త పైడిశ్రీహర్ష 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడని బిట్రగుంట ఎస్సై ఆదిలక్ష్మి తెలిపారు. ప్రియాంక తల్లి కొప్పోలు పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీహర్ష అతని సమీప బంధువులు కొంత కాలంగా ప్రియాంకను వేధింపులకు గురిచేసేవాడని దీంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కావలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఆమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిట్రగుంట పోలీసులు తెలిపారు.

వైద్యాధికారులు బాధ్యతగా పనిచేయాలి

- కలెక్టర్ యం హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యానికి అగ్రతాంబూలం ఇస్తున్న నేపథ్యంలో వైద్యాధికారులందరూ బాధ్యతా యుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వైద్యా ధికారులు, ఐసిడిఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీలో వివిధ రకాల చికిత్సలను చేర్చి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి వివిధ రకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. అందుకు తగ్గట్లుగా జిల్లాలోని వైద్యాధి కారులందరూ బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పరి మి తులలో ఎటువంటి పరిస్థితుల్లోనూ జిల్లా వెనుకబడి ఉండ కూడ దన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడే సమస్యలు పరిష్కారానికి నోచుకుంటా యన్నారు. ఫీవర్ సర్వే, కోవిడ్ కేసులు, గర్భస్థ మహిళలకు అందుతున్న వైద్యం, కంటి వెలుగు పథకం పురోగతి తదితర వైద్య సంబంధ విషయాలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. వైద్య శాఖ ఉద్యోగుల ముఖ ఆధారిత హాజ రు వంద శాతం ఉండాలని సూచించారు. విధులు పట్ల నిర్లిప్తంగా ఉండే వైద్యాధికారుల పై చర్యలు తప్పవన్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్ విషయంలో వైద్య శాఖకు, ఐసిడియస్ వారికి తేడా ఉండ కూడ దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ జిల్లా ఇంచార్జి డాక్టర్ దయాకర్ ఐసిడి ఎస్ పీడీ సౌజన్య, సిడిపిఓలు పాల్గొన్నారు.

శిశు గృహ, బాలసదనాన్ని సందర్శించిన కలెక్టర్

- చిన్నారులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఐసిడీఎస్ అధికారులకు కలెక్టర్ సూచన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలోని అనాథ బాలల సంరక్షణ కేంద్రం శిశు గృహ, బాలల సదనంను మంగళవారం ఉదయం కలెక్టర్ ఎం హరినారాయణన్ సందర్శించారు. శిశు గృహాలోని చిన్నా రుల యోగ క్షేమాలను సంరక్ష కులను అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వంటశాలను తనిఖీ చేశారు. చిన్నారులకు సకాలంలో పాలు, ఆహార పదార్థాలు అందించాలని, నిర్దేశించిన సమయంలోపు అన్ని వ్యాక్సిన్‌లను వేయాలని సిబ్బందికి సూచించారు. బాలల సదన్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ మరుగుదొడ్లను, వంటశాల, పరిసర ప్రాంతాలను పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా మెరుగైన సేవలు అందించాలని, ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పీడీ సౌజన్య, ఏసిడిపిఓ అనురాధ, డిసిపిఓ సురేష్, బాలల సంరక్షణ అధికారి సమత, మేనేజర్ లక్ష్మి, సూపరింటెండెంట్ లక్ష్మి ఉన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక చిన్న చెరువులు జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను కొలతల ప్రకారం కూలీలు చేయా లని ఆయన సూచించారు. ప్రభుత్వం రూ.257 నుంచి రూ.272 కు వేతనాలు పెంచినట్లు ఉపాధి కూలీలు గమనించి ఎక్కువ వేతనం పొందేలా పనులు చేయాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకు ప్రారంభించి 11 గంటలకు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. గ్రూపు వారిగా పనులు విభజించి ముందు మార్కింగ్ ఇచ్చి ఉపాధి కూలీలు పనులు చేసేలా టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో నీరు, నీడ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు, ఇతరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటర్ బోర్డు 2023-24 విద్యా సంవత్సరం ప్రకటించక ముందే బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా తరగతుల నిర్వహణ పై తగు చర్యలు తీసుకోవాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిమాండ్ చేసింది. నెల్లూరు లో నారాయణ సంస్థలకు సంబంధించి ధనలక్ష్మీపురం, కాకుపల్లి, అరవింద నగర్, కలివేల పాలెం రోడ్డు, పెడతా పోలూరు, బ్రహ్మదేవి ,బుజబుజ నెల్లూరు , స్టోన్ హౌస్ పేట, అన్నమయ్య సర్కిల్ నరసింహకొండ, హరినాధపురం ,హౌసింగ్ బోర్డ్ తదితర బ్రాంచి లు, అన్నమయ్య సర్కిల్ లోని ఆర్ ఎస్ ఆర్ తదితర విద్యాసంస్థల వారు బోర్డు నిబంధనలకు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్, కు వ్యతిరేకంగా.వేసవి సెలవులు లేకుం డానే, పిల్లలకు మానసిక శారీరక ఒత్తిడి కల్పిస్తూ ఇంటర్ రెండవ సంవత్సరం తరగతుల నిర్వహణ నిబంధనలకు వ్యతిరేకంగా ఆ కళాశాలలోనే ఎంసెట్ ఐఐటి, నీట్ పరీక్షల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలను అమలు చేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కళాశాల పై పర్యవేక్షణ విచారణ జరపాలని చర్యలు తీసుకోవాలని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ అంశంపై ఇంటర్ అధికారులు కళాశా లలను పర్యవేక్షణ ,విచారణ చర్యల అంశాలను పత్రికా ముఖంగా బహిర్గత పరచాలని కోరుతున్నామన్నారు. ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ గౌరవాధ్యక్షులు మలిరెడ్డి కోటా రెడ్డి, అధ్యక్షులు నరహరి, శిఖరం, కార్యదర్శి జి.ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

వైసీపీ నాయకుడి కుటుంబానికి చేజర్ల పరామర్శ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని పుల్లాయి పల్లి మాజీ సర్పంచ్ కంబాల నరసింహారెడ్డి సోదరుడు కంబాల సుబ్బారెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి మృతుడి స్వగృహానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, రాజారెడ్డి, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు:అగ్ని మాప క వారోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం రాపూరు లోని గుడ్ షెప్పర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యాజమాన్యానికి, విద్యార్థులకు మాక్ డ్రిల్ చేసేం దుకు, అగ్నిప్రమాదం గురించి, తీసుకోవాల్సిన చర్యలు గురించి అవగాహన కల్పించామని ఫైర్ అధికారి కుప్పయ్య తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ గ్యాస్, ఎలక్ట్రికల్ అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ సిబ్బందికి, యాజమాన్యం కు , పాఠశాల పిల్లలకు తెలుపుతూ వారి సందేహాలను నివృత్తి చేశారు. అగ్ని మాపక పరికరాలపై అవగాహన కల్పించడం, వాటిని ఎలా ఉపయోగించాలో తెలిపామని రాపూరు పట్టణం వీధుల్లో మైక్ ద్వారా అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన మెళకువలు, జాగ్రత్త లు తెలుపుతూ ప్రచారం చేశామని తెలిపారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలోని ఎంపీపీ ఎస్ గంగిరెడ్డిపల్లి మాసాయిపేట పాఠశాలలను స్థానిక మండ ల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన పాఠశాలలో లోని తరగతుల వారీగా విద్యార్థిని విద్యార్థుల అభ్యసన పాఠనా సామర్థ్యాలను నైపుణ్యాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు తప్పని సరిగా విద్యార్థులకు వర్క్ బుక్ పూర్తి చేశారా? లేదా గమనించాలన్నారు. ఈనెల 20 నుంచి సమ్మేట్ అసైన్మెంట్ 2 సిబిఏ క్లాస్ రూమ్ బేసిక్ అసైన్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. విద్యార్థు లు ఓఎంఆర్ షీట్ లో గల బబుల్స్‌ను పూర్తిచేసేలా ఉపాధ్యా యులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సలహాలు, సూచనలు చేశారు. మాసాయిపేట ప్రాథమిక పాఠశాలలో రెండో విడతలు జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని త్వరగా తిను పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. నూతనం గా నిర్మించిన గోడలకు స్లాబుపై తప్పనిసరిగా ఉదయం సాయంత్రం నీళ్లు పట్టాలన్నాలని నాడు నేడు కమిటీ సూచనల ను సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, వాలంటీరు జ్యోతి, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హౌసింగ్ టార్గెట్లు పూర్తి చేయండి: ఎంపీడీవో

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేప ట్టిన జగనన్న గృహ నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకునే విధంగా సచివాల య ఉద్యోగు లు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ప్రత్యూష, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మ ణ్యం కోరారు. మంగళవారం కలెక్టర్ ఆదేశా లతో సచి వాలయ కార్య దర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు, పొదుపు ఏబీఎన్, సీసీలతో మండల పరిషత్ సమా వేశ మంది రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ జగనన్న గృహ నిర్మాణ పథకం కింద మండలంలో 1347 గృహాలు మంజూరై వివిధ దశలలో నిర్మాణం జరుగుతున్నాయన్నారు. మండల పరిధిలో ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, ఏపిఎం లు నిర్మాణాలను పర్య వేక్షిస్తుం టారని, సచివాలయ పరిధిలో సచివాలయ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు ఒక్కొక్కరు రెండు ఇళ్ల చొప్పున పర్యవేక్షించి నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విధంగా నెల రోజుల్లోగా మంజూరైన 1347 ఇల్లు పూర్తయ్యాల లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకొని వచ్చి నిర్మించాలని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అగ్ని మాపక వారోత్సవాలు

విశాలాంధ్ర -ఉదయగిరి : స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్నిమాపక వారోత్సవాలు ఐదో రోజు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా అగ్నిమాపక స్టేషన్ అధికారి ఎం చిత్రములు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబై పోర్టులో జరిగిన ఘోర అగ్ని ప్రమాదాన్ని నివారించేందుకు ప్రయత్నిస్తూ 70 మంది అగ్నిమాపక సిబ్బంది అసువులు రాశారని, భారత దేశ ప్రభుత్వం అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను గుర్తించి వారి జ్ఞాపకార్థం ఫిబ్రవరి 14 నుంచి 20 వరకు ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అంటే అగ్ని ప్రమాదం నుంచి ప్రజలను కాపాడడమే కాకుండా దేశంలో పెద్దపెద్ద విపత్తులు సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు తుఫాన్లు, సునామి, భూకంపాలు, వరదలు వంటి లక్షలాది మంది ప్రజల ప్రాణాలను సిబ్బంది కాపాడారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటిని ఎలా నివారించాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అగ్ని ప్రమాదం జరిగితే ఎలా తమను తాము కాపాడుకుంటూ ఇతరులను ఎలా కాపాడాలని మాక్‌డ్రిల్ చేసి వివరించారు. ముఖ్యంగా ఓసి ఓటు డిసిపి ఎక్స్ వే యూసర్స్ ఉపయోగించి ఎలా అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవాలో విద్యార్థులకు మాక్‌డ్రిల్ ద్వారా వివరించారు. ఎత్తయిన భవనాలలో ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది జట్ రివాల్వింగ్ దిఫ్యూజర్ పద్ధతులు ఎలా మంటల ఆర్పాలో తెలిపే పద్ధతి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్స్, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పూలే టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో పూలే టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతుల ఆలోచనా విధానం, వారు భారతీయ విద్యా రంగంపై చేసిన కృషి అమోఘమైందని, వారిని ఆదర్శంగా తీసుకుని "పూలే టీచర్స్ ఫెడరేషన్" ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశామని, పూలే టీచర్స్ ఫెడరేషన్ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అందరికీ విద్య అందు బాటులో ఉండాలని, అందరికీ నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయ వనరులు ఉండాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, యాప్ ల నిర్వహణ వల్ల విద్యార్థులు బోధనా సమయం కోల్పోతున్నారని, అందరికీ ఒకే విద్య (కామన్ స్కూల్) ఉండాలని, ఉపాధ్యాయ పదోన్నతుల్లో మహిళా ఉపాధ్యాయులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పిం చాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు, ట్రెజరర్ తుమ్మా రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రత్నం, జిల్లా ట్రెజరర్ బొమ్మిశెట్టి ప్రసాద్, నాపా వేణుగోపాల్, సర్వేపల్లి భాస్కర్ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలు ఆలోచించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నాలుగేళ్లుగా ఎక్కడున్నాడో కూడా తెలియని వ్యక్తి ఎన్నికలు సమీపి స్తుండటంతో మళ్లీ వస్తున్నారని ఇద్దరు వ్యక్తులు నెల్లూరులో తిరుగుతూ ప్రచారం చేస్తు న్నారని అలాంటి వారు కావాలో..నిత్యం మీతోనే ఉండే తాను కావాలో ఆలోచించుకోవాలని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన 7వ డివిజన్ లోని లక్ష్మీపురం, చుండూరువారి వీధిలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం అనీల్ మీడియాతో మాట్లాడుతూ బాస్ వస్తున్నాడంటూ ఇద్దరు వ్యక్తులు నగరంలో ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారని అన్నారు. ఆ బాస్ వస్తే వీరికి ప్యాకేజీలు వస్తాయని వ్యాఖ్యనించారు. 2019 ఎన్నికల తర్వాత ఒక్క రోజు కూడా నగర ప్రజల కోసం కేటాయించని ఆ బాస్ వచ్చే ఎన్నికల తర్వాత కూడా ఎవ్వరికీ కనిపించరని చెప్పారు. ఐదు ఏళ్లకు ఒక్కసారి కనిపించే నాయకుడు కావాలా? లేదంటే నిత్యం మీతోనే ఉండే తాను కావాలా? ప్రజలు ఆలోచించు కోవాలన్నారు. టిడిపి కార్యకర్తలు కూడా ఆలోచించాలని విజ్ఞప్తిచేశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.

అధ్యాపకుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు కేఏసి కళాశాలను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఆర్ఐఓ వరప్రసాద్ రావు, డివైఈఓ మధుబాబు ఎమ్మెల్సీ చంద్రశేఖ ర్ రెడ్డి కి స్వాగతం పలికి సన్మా నించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి పలువురు అధ్యా పకులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిమాట్లాడుతూ అధ్యాపకులకు ఏమైనా సమస్యలు ఉంటే వచ్చి తనను కలవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా నన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియే షన్ నాయకులు సునీల్ శర్మ,సందాని పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలి: ఎంఎల్ఏ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సచివాలయ సిబ్బంది గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది పై ఉందని స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని అంకభూపాలపురం సచివాలయ పరిధిలోని లింగపాలెం పంచాయతీ పరిధిలోని రోళ్లపాడు, లింగపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేమానుగుంట మహీధర్ రెడ్డి హాజరైనారు. యంఎల్ఏ ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉండి పథకాలు రాకపోతే తమకు తెలియజేయాలని అన్నారు. రోళ్లపాడు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నా మని, వర్షాకాలంలో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని బ్లీచింగ్ కూడా చల్లలేదని కాలనీ వాసులు సమస్యలు ఏకరువు పెట్టారు సచివాలయా ల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా సిబ్బంది పట్టించుకోలేదని ఎమ్మెల్లే దృష్టి కి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్లే ప్రజలు ఇంతలా బాధ లు పడుతుంటే మీరు ఏమి చేస్తున్నారని సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్లే ఆగ్రహం వ్యక్తం చేశారు అలాగే మంచినీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని ఎమ్మెల్లే దృష్టికి తీసుకొని వచ్చారు స్పందించిన ఎమ్మెల్లే ఆర్ డబ్ల్యూఎస్ జెఇ శిరీష ని 'మీరు ఏమి చేస్తున్నారు? మీరు గ్రామాలలో తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్చిన బాధ్యతమీకు లేదా?' అని ప్రశ్నించారు. కొంతమంది రైతుభరోసా, అమ్మ ఒడిరాలేదని తదితర సమస్యలు ఎమ్మెల్లే దృష్టికి తీసుకొచ్చారు. లింగపాలెం ఎస్సీ కాలనీలో సైడుకాలువలు నిర్మించారు. కాని కాలువపై మూత బండలు వేయలేదని దానివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎన్ని సార్లు తెలిపినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇన్ని రోజులు మూతబండలు ఎందుకు వేయలేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సచివాలయ సిబ్బంది అధికారులు గ్రామాలలో తిరిగి గుర్తించిన సమస్యలు త్వరితగతిన పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. అధి కారు లు, ప్రజాప్రతినిధులు గ్రామంలోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించి సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, తహశీల్దార్ సుందరమ్మ, ఎస్.ఐ బి.బి. మహేంద్ర నాయక్, ఎంపీడీవో రఫిక్ అహ్మద్,పంచాయతీ కార్యదర్శులు అనిల్, రాంబాబు, ఏ.ఓ. హేమంత్ భరత్ కుమార్, ఏపీఓ సమీర్ బాష,హౌసింగ్ ఏ.ఈశ్రీనివాసులు,పంచాయతీ రాజ్ ఏఈగోపీచంద్ రెడ్డి,ఈఓపిఆర్డీ సుమంత్,వెలుగు ఏపీ ఎం శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు ఇరుపని సతీష్, దేగా వెంకటేశ్వర్లు, ఓబులుకొండయ్య, వింజం వెంకటేశ్వర్లు,పారబత్తిన కొండమ్మ, నాయకులు ఇంటూ రి హరిబాబు, పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, కుంబాల క్రాంతి కుమార్, కట్టా హనుమంతురావు, గురిజాల క్రిష్టయ్య,యాళ్ల శివకుమార్ రెడ్డి, ఇరుపని అంజయ్య, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,నాగిరెడ్డి శివరామి రెడ్డి మార్తాల చిన్న వెంకటేశ్వర్లు, వరికూటి సంజీవి రెడ్డి, వడ్లమూడి శ్రీను, అనుమోలు వెంకటస్వామి, పల్లాల వెంకటేశ్వరరెడ్డి, బాపతు మాలకొండారెడ్డి,గొర్రెపాటి సురేష్,పారాబత్తిన బ్రహ్మయ్య, దాచర్ల రాఘవ, దివి వీరయ్య, దువ్వూరి ప్రసాదు ,గడ్డం మాధవరావు, గుత్తా ఆంజనేయులు,టెంకం కొండలరావు, పత్రిజగదీష్, లింగాబత్తిన మాల్యాద్రి, గుత్తా గోపి, అనుమోలు లక్ష్మీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు, మర్రి అంజయ్య,ప్రగడ సుధాకర్, పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.